క్లుప్తంగా

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం



రక్త దానం చేస్తున్న యువత

చిల్లకూరు : రక్తదానంతో మరొకరికి ప్రాణ దానం చేయవచ్చని గూడూరు పట్టణంలోని నారాయణ దంత వైద్యశాల వైద్యుడు ఉడతా నారాయణ తెలిపారు. చిల్లకూరు మండలంలోని ఏరూరులో ఉన్న శ్రీ వెంకట సరస్వతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉడతా సుమంత్ అనే యువకుడి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అనిత, పాఠశాల కరస్పాండెంట్ ఉడతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

నాయుడుపేట టౌన్ : నాయుడుపేట పట్టణంలోని ఏఎల్‌సీఎం క్రీడా మైదానంలో శనివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం తెలిపారు. తిరుపతి శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆస్పత్రి వైద్యులు కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు. అలాగే స్విమ్స్ వైద్యులు స్త్రీలకు క్యాన్సర్ నిర్ధారణ, గుండె, శ్వాసకోశ, మెదడు, వెన్నెముక, నరాలు, ఎముకలు, కీళ్ల తదితర పరీక్షలు చేస్తారని వివరించారు. పరసా కస్తూరి రత్నం 4వ వర్ధంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోగులకు అన్నదానం చేస్తామన్నారు.

నేడు మల్లికాంబ ఆలయంలో సుమంగళి వ్రతం

నాయుడుపేట టౌన్ : మండలంలోని ఎంపీ చక్కెర పరిశ్రమ సమీపంలో ఉన్న భగవతి మల్లికాంబ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతంలో భాగంగా సుమంగళి వ్రతం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు రామానారాయణ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు వ్రతం ఉంటుందని, మధ్యాహ్నం అన్నదానం చేస్తామన్నారు. అదేవిధంగా తుమ్మూరులోని శ్రీదేవి, భూదేవి సమేత కరిమాణిక్య స్వామి ఆలయంలో టీటీడీ వేదపండితుల ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ హరిరెడ్డి తెలిపారు. సాయంత్రం 5 గంటలకు మహిళా భక్తులతో లక్ష కుంకుమార్చన ఉంటుందని తెలిపారు.

ఎమ్మెల్యే రాజకీయ ప్రసంగం.. అవాక్కయిన అధికారులు

చిల్లకూరు : గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ క్రీడా మైదానంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాలను నిర్వహించారు. ఇందులో స్థానిక ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పాల్గొని జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తనపై 14 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే రాజకీయ ప్రసంగాన్ని ప్రారంభించడంతో అందరూ ఒక్క సారిగా బిత్తర పోయారు. స్వాతంత్య్ర దినోత్సవంలో రాజకీయాలు ఏమిటని ప్రజలు గట్టిగా అరవడంతో ఎమ్మెల్యే వెంటనే సర్దుకున్నారు. ఈ విషయాలు తాను ఎందుకు చెబుతున్నాను అంటే గతంలో తనపై కేసులు పెట్టిన వారే నేడు తన వద్దకు వచ్చి సెల్యూట్ కొడుతున్నారని తెలిపారు. అలా కాకుండా అధికారులు ప్రతి ఒక్కరికీ సమన్యాయం చేయాలని తెలిపారు. ఒక వైపు వారికి మాత్రమే మద్దతు ఇవ్వవద్దన్నారు. గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసే సూపర్ సిక్స్‌లో భాగంగా త్వరలోనే పట్టణంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

వెంకటగిరి రూరల్ : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తారకరామా క్రీడా ప్రాంగణంలో సౌత్‌జోన్ సీనియర్ విభాగంలో క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. కడప–కర్నూలు జట్ల మధ్య జరిగిన పోటీల్లో కర్నూలు జట్టు విజేతగా నిలిచింది. గురువారం ఓవర్‌నైట్‌లో జరిగిన పోటీల్లో సెకండ్ ఇన్నింగ్స్‌లో కడప జట్టు 49.4 ఓవర్లకు 282 పరుగులు చేసి ఆలౌట్ అయింది. బుధవారం జరిగిన పోటీల్లో కర్నూలు జట్టు 62.1 ఓవర్లకు 341 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో 148 పరుగుల తేడాతో కర్నూలు జట్టు విజయం సాధించింది.

అంతా ఆర్భాటమే..



ఖాళీగా దర్శనమిస్తున్న స్టాల్స్

చిల్లకూరు : గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆర్డీవో కిరణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో అన్ని శాఖలు ఆధ్వర్యంలో 23 స్టాల్స్ ఏర్పాటు చేశారు. వెంకటగిరి నుంచి చేనేత చీరల ఎగ్జిబిషన్, ఐసీడీఎస్, మత్స్య, గృహ నిర్మాణ, వ్యవసాయశాఖ అనుబంధ శాఖల స్టాల్స్ తప్ప మరెవ్వరు ఏర్పాటు చేయకపోవడంతో బోసిపోయింది. ప్రశంసా పత్రాల పంపిణీలోనూ గందరగోళం నెలకొంది.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

చిల్లకూరు/గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గూడూరు డివిజన్‌లోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. గూడూరు ఎమ్మెల్యే సునీల్‌కుమార్ జెండా ఎగుర వేశారు. అనంతరం అధికారులతో కలిసి శాంతి కపోతాలను వదిలారు. గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్, గూడూరు డీఎస్పీ రమణకుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వంద అడుగుల జాతీయ జెండా ప్రదర్శన ఆకట్టుకుంది. అలాగే సైకత శిల్పి మంచాల సనత్‌కుమార్ రూపొందించిన దేశ నాయకు లు శిల్పాలను కొనియాడారు. అలాగే పలు శాఖలకు చెందిన శకటాలను ప్రదర్శించారు.

- గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కిరణ్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, గూడూరు కోర్టు వద్ద ఏడో అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ రమణకుమార్, ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీపీ బూదూరు గురవయ్య, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో కాంచన జాతీయ జెండాలను ఎగురవేశారు. సచివాలయాలు, పాఠశాలల్లో సర్పంచులు, కమిటీల చైర్మన్లు జెండాలు ఎగువేశారు.
- గూడూరు పట్టణంలోని హస్సీమ్ హుస్సేన్ దర్గా వద్ద కమిటీ అధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్ జాతీయ జెండాను ఎగురవేశారు. కేంద్రంలోని పెద్దలు ముస్లింలకు అన్యాయం చేస్తూ వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తీసుకుని వచ్చి ముస్లింలకు తీరని అన్యాయం చేస్తున్నారని వాపోయారు.
- చిల్లకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ తుపాకుల వెంకటరమణమ్మ, మన్నెం శీనయ్య, చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ ప్రభాకర్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు జెండాలు ఎగురవేశారు. పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు.



గూడూరులో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



కోట: ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ట్రై సైకిళ్ల పంపిణీ

చిల్లకూరు : తమ్మినపట్నం సమీపంలోని జిందాల్ పవర్ ప్రాజెక్టు, అపెక్స్ పరిశ్రమలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిందాల్ ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, ఎస్‌కే ఖలీద్, శ్రీకాంత్, జోబిన్ మ్యాథ్యూ సీఎస్‌ఆర్ నిధుల కింద ఇద్దరు దివ్యాంగులకు మోటరైజ్డ్ ట్రై సైకిళ్లు అందజేశారు.

చిట్టమూరు మండలం కొత్తగుంటలోని టీఎంఆర్ పాఠశాలలో విద్యార్థులు జాతీయ జెండాలను చేతబట్టి ర్యాలీ చేశారు. మానవ హారం ఏర్పాటుచేశారు. డైరెక్టర్ విజయలక్ష్మీ, ప్రిన్సిపాల్ రహమత్తుల్లా, మేనేజర్ ఆశా శీనయ్య జెండా ఎగురవేశారు.

వాకాడులో..

వాకాడు : మండలంలో ప్రభుత్వ ఆస్పత్రి, ఆర్టీసీ డిపో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఏఎంసీ, ఎంపీడీవో, తహసీల్దార్, సచివాలయాలు, ఎంఈవో, ఎక్సైజ్, రైతు భరోసా, చర్చి, మసీదు, పోలీసు స్టేషన్ తదితర కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది జెండాను ఎగరవేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

కోటలో..

కోట: దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలర్పించిన యోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎన్‌బీకేఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారులు మల్లికార్జున్‌రెడ్డి, మాధవయ్య, శోభారాణి పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

సర్పంచ్‌కు అవమానం

చిల్లకూరు మండలం పొన్నవోలు గ్రామంలో సర్పంచ్‌కు అవమానం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో జెండా ఎగురవేయాలని సర్పంచ్ తిరుమలశెట్టి ముత్యాలమ్మకు ముందు రోజు హెచ్‌ఎం నజీర్‌బాషా ఆహ్వానం పలికారు. గురువారం ఆమె వెళ్లగా పాఠశాల కమిటీ చైర్మన్ జెండా ఎగురవేయాలని, మీరు వెళ్లిపోవచ్చని అధికార పార్టీ నాయకులు చెప్పి అవమానించారు.



చిల్లకూరు : దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తున్న పరిశ్రమ ప్రతినిధులు



గూడూరులో వంద అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



గూడూరులో సైకత శిల్పాలను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



గూడూరు : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ గురవయ్య



వాకాడు : స్వాతంత్య్ర దినోత్సవంలో జెడ్పీటీసీ రామకృష్ణ



చిట్టమూరు కొత్తగుంటలో జెండా వందనం చేస్తున్న టీఎంఆర్ విద్యార్థులు

త్యాగధనుల బాటలో నడవాలి

సూళ్లూరుపేట/సూళ్లూరుపేట రూరల్ : సూళ్లూరుపేట నియోజకవర్గంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. సూళ్లూరుపేటలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో ప్రమీలారాణి, తహసీల్దార్ నరసింహారావు, పోలీస్‌స్టేషన్లో సీఐ మురళీకృష్ణ, ఎస్‌ఐ రహీంరెడ్డి, శ్రీహరికోటలోని మెరైన్ పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాలు ఎగురవేశారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు : ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ నన్నెం ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ ద్వారకనాథ్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీకాంత్, ఎమ్మార్సీలో ఎంఈవో శంకరయ్య జాతీయ జెండాలు ఎగురవేశారు. శిరసనంబేడు జెడ్పీ హైస్కూల్‌కు కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్‌రెడ్డి క్రీడా వస్తువులు వితరణ చేశారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం : బీసీ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ శైలకుమారి, ఎంపీడీవో రఘురామయ్య జాతీయ జెండాలు ఎగురవేశారు. దొరవారిసత్రం కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినులకు కెనరా బ్యాంక్ మేనేజర్ హనుమంత్ నాయక్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాజ్యోతి పథకం కింద ఉపకార వేతనాలు అందజేశారు. 5, 6, 7 తరగతిలోని ముగ్గురికి ఒక్కో బాలికకు రూ.3 వేలు చొప్పున, 8, 9, 10 తరగతుల్లో ముగ్గురికి ఒక్కో బాలికకు రూ.5 వేలు చొప్పున నగదును అందజేశారు.

ఓజిలిలో..

ఓజిలి: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సంగమేశ్వర్‌రావు, ఎస్‌ఐ రవిబాబు, ఎంఈఓ శైలజ, ఓజిలి సచివాలయంలో సర్పంచ్ గోవిందయ్య, ఉప సర్పంచ్ ముమ్మడి సుబ్బరావు యాదవ్ జాతీయ జెండాలు ఎగురవేశారు.

తడలో..

తడ: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ పి.నరసింహారావు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీడీవో, తహసీల్దార్ జాతీయ జెండాలు ఎగురవేశారు. మాంబట్టు సెజ్‌లోని అపాచి బూట్ల పరిశ్రమలో జీఎం ముత్తు గోవిందస్వామి జెండా ఎగుర వేశారు. గత ఏడాది పదో తరగతిలో 500లకు పైగా మార్కులు సాధించిన ఉద్యోగుల పిల్లలకు నగదు పారితోషికం, పోటీల్లో విజేతలకు సీఈవో టోనీటూ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



నాయుడుపేట : జెండా ఎగుర వేస్తున్న చైర్ పర్సన్ దీపిక

నాయుడుపేటలో..

నాయుడుపేట టౌన్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ధనలక్ష్మీ, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి జెండా ఎగురవేశారు. కోర్టు వద్ద జడ్జి ఎస్ అనూష, పోలీస్ డివిజన్ కార్యాలయం, అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్లలో సీఐలు బాబీ, సంగమేశ్వరరావు జాతీయ జెండాలు ఎగుర వేశారు. పట్టణానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధులు మిరియాల గోవిందయ్య కుమారుడు వెంకటనారాయణ జెండా ఎగురవేశారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

మున్సిపాలిటీలో పనిచేస్తున్న 40 మంది కార్మికులు, 10 తరగతిలో ప్రతిభ చూపిన 9 మంది విద్యార్థినులకు ట్రినిటీ వైద్యశాల అధినేత ఆదవరం నాగూరయ్య దుస్తులు పంపిణీ చేశారు.

ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

నాయుడుపేట మండలం చలివేంద్రం గ్రామం ప్రాథమిక పాఠశాలకు తుమ్మూరుకు చెందిన పారిశ్రామికవేత్త పోచారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రూ.25 వేల మైక్ సెట్‌ను వితరణ చేశారు. ఆయనను డిప్యూటీ డీఈవో శాంతి, ఎంఈవో మునిరత్నం, హెచ్‌ఎం ఏపీ సురేష్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.



పెళ్లకూరు : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



పాఠశాలకు క్రీడా వస్తువులు అందజేస్తున్న కేఆర్ ట్రస్ట్ ప్రతినిధులు



దొరవారిసత్రం : జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



దొరవారిసత్రం : ఉపకారవేతనాలు అందుకున్న బాలికలతో మేనేజర్, టీచర్స్



ఓజిలి : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అరుణారెడ్డి



తడ : జెండా ఎగుర వేస్తున్న అపాచి జీఎం



ఓజిలి పోలీస్ స్టేషన్‌లో జాతీయజెండాను ఎగుర వేస్తున్న సీఐ సంగమేశ్వర్‌రావు



నాయుడుపేట : జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ



నాయుడుపేట: కార్మికులకు దుస్తుల పంపిణీ



నాయుడుపేట : విద్యార్థులకు దుస్తులు వితరణ



నాయుడుపేట : మైక్‌సెట్ ఇస్తున్న చంద్రశేఖర్ రెడ్డి



తడ : జెండా ఎగుర వేస్తున్న ఎస్‌ఐ నరసింహారావు

ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవరుచుకోవాలి



రాపూరు : కండలేరు గురుకులంలో విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు

వెంకటగిరి రూరల్: వెంకటగిరి నియోజకవర్గంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వల్లివేడు సమీపంలో ఉన్న 9వ బెటాలియన్‌లో ఇన్‌చార్జి కమాండెంట్ డి నాగేశ్వరప్ప జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం సిబ్బంది కవాతు నిర్వహించి కమాండెంట్‌కు గౌరవ వందనం సమర్పించారు. ఇన్‌చార్జి కమాండెంట్ నాగేశ్వరప్ప మాట్లాడుతూ ఎందరో నాయకులు ప్రాణాలు త్యాగం చేసి స్వాతంత్య్రం తీసుకువచ్చారని తెలిపారు. వారి బాటలో నడుస్తూ దేశ భక్తిని అలవరుచుకోవాలన్నారు. అనంతరం పోలీసు సేవా పథకాలకు ఎంపికైన ఏఆర్ ఎస్‌ఐలు పరంధామయ్య, కె.రాజశేఖర్, పీఎస్‌ఆర్ ఆంజనేయులు, గంగాధర్, ఆర్‌ఎస్‌ఐ బిలక్ష్మీపతి, హెడ్ కానిస్టేబుల్ సుధాకరయ్య, మునెయ్య, నవకోటికి సర్టిఫికెట్స్, మెడల్లు అందజేశారు. రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన గంగరాజును అభినందించారు.

- వెంకటగిరిలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ నక్కా భానుప్రియతో కలిసి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ తంబిరెడ్డి తనుజారెడ్డి, తహసీల్దార్ మునిలక్ష్మి, పోలీసు స్టేషన్‌లో సీఐ వెంకటరమణ జెండాలు ఎగురవేశారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 7, 8, 9వ తరగతులు చదువుతున్న విద్యార్థులు కె.వనజ, బి.మధుశ్రీ, ఎస్ మౌనికకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున బంగారుపేట శాఖ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మనోరంజనిబేబి స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

సైదాపురంలో..

సైదాపురం : ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ పెంచలమ్మ, జెడ్పీటీసీ చిత్తలూరు పోలయ్య, ఎంపీడీవో పురుషోత్తంశివకుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ విజయ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. సర్పంచులు శారద, రమాదేవి జెండాను ఆవిష్కరించారు. లింగసముద్రం పాఠశాలలో సర్పంచ్ వరప్రసాద్ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు.

రాపూరులో..

రాపూరు:ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయా ల్లో ఎంపీపీ పద్మ, తహసీల్దార్ శ్యామ్‌సుందరరాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ మాల్యాద్రి, ఆర్టీసీ డిపోలో మేనేజర్ అనిల్‌కుమార్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాయక్, పెంచలకోన ఆలయంలో డీసీ సాగర్‌బాబు జెండాలు ఎగురవేశారు.

డక్కిలిలో..

డక్కిలి: ఎంపీడీవో కార్యాయంలో ఎంపీపీ గోను రాజశేఖర్, ఎంపీడీవో ప్రసన్నకుమారి, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ చౌడయ్య జాతీయ జెండాలు ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు.

కలువాయిలో..

కలువాయి: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, కుల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల, పంచాయతీ కార్యాలయాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మాదాసు గంగాధరం, నళినమ్మ దంపతులు జెండా ఎగురవేశారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కలువాయి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్ల విశ్వనాథ్ ట్రస్ట్, ఏపీజీబీ కలువాయి బ్రాంచ్ వారు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

బాలాయపల్లి(సైదాపురం): పిగిలాం జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రకాష్, అనూష, కీర్తనకు మల్లెల గురునాథం, పాటూరు వెంకటరమణయ్య, అమ్మినేని ఆదిశేషయ్య, అమ్మినేని రంగయ్య, పోలేపల్లి రమేష్ సహకారంతో రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.2 వేలు నగదు బహుమతులు అందజేశారు. సర్పంచ్ కాలగంధ లక్ష్మి, ఉప సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు, విద్యాకమిటీ చైర్మన్ సునీత, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వెంకటగిరి రూరల్ : విద్యార్థులతో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మనోరంజనిబేబి



వెంకటగిరి రూరల్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఇన్‌చార్జి కమాండెంట్ నాగేశ్వరప్ప



సైదాపురం : లింగసముద్రంలో నోట్ బుక్స్ అందజేస్తున్న సర్పంచ్



రాపూరు : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్యామ్‌సుందరరాజ



బాలాయపల్లి : విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న దాతలు



డక్కిలి: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రాజశేఖర్



కలువాయి : జెండా ఎగురవేస్తున్న గంగాధరం

కార్యకర్తలకు అండగా ఉంటా



కౌన్సిలర్లతో మాట్లాడుతున్న నేదురుమల్లి

వెంకటగిరి(సైదాపురం)/వెంకటగిరిరూరల్ /రాపూరు/డక్కిలి : వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయనను గురువారం వెంకటగిరి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు కలిశారు. ఆయన మాట్లాడుతూ ఎవరూ ఆందోళన పడొద్దని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఏకేఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల కన్వీనర్ ములవాయిల వెంకటేశ్వర్లురెడ్డి, చంద్రికరెడ్డి వివాహంలో నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి పాల్గొ ని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాపూరు మండలం సైదాదుపల్లి, పోకురుపల్లిలో నలుగు వేడుకల్లో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొని బత్తిన శ్రీనివాసులురెడ్డి కుమార్తె ప్రియ, గోపాల్‌రెడ్డి కుమారుడు రాజేష్‌ను ఆశీర్వదించారు. అనారోగ్యంతో బాధపడుతున్న డక్కిలి మండలం నాగవోలు పంచాయతీ మిట్టపాళెంకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత కేశాని ప్రభాకర్‌బాబు బావ మరిది వేముల మునెయ్యను నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. కమ్మపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు దూడల రాఘవ నాయుడు కుమారుడు వెంకటేశ్వర్లు నలుగు వేడుకల్లో పాల్గొన్నారు.



నూతన వధూవరులకు ఆశీర్వాదం